# 60 ఏండ్లలో చేయనోళ్లు...ఇప్పుడేం జేస్తారు



షాబాద్ : కక్కులూర్‌లో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, పక్కన జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

- ఓట్ల కోసం ప్రజలను మభ్యపెడితే నమ్మే స్థితిలో లేరు
- సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం
- ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, అంజయ్యయాదవ్

షాబాద్, నవంబర్ 17: గతంలో 60ఏండ్లు పాలించి తెలంగాణకు ఏమీ చేయని నాయకులు, ఇప్పుడు ఏంజేస్తారని బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి, ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డితో కలిసి మండలంలోని అంతారం, కేశారం, కక్కులూర్, సర్దార్‌నగర్, కుర్వగూడ, బోడంపహాడ్, మన్‌మర్రి, అప్పారెడ్డిగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి బీఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. రామక్క పాటతో మహిళలు బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమంలో నేడు తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంట్ కష్టాలు తప్పవని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి మాట్లాడుతూ...గ్రామాల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ వెంటనే ఉన్నారని చెప్పారు. ప్రచారాన్ని అడ్డుకునేందుకు కొంతమంది కావాలని లేనిపోని గొడవలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గూడూరు నర్సింగ్‌రావు, చల్లా శ్రీరాంరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు కొలన్ ప్రభాకర్‌రెడ్డి, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, భానూరి జీవన్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు దేశమళ్ల ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ చల్లా శేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మద్దూరి మల్లేశ్, డైరెక్టర్లు సూర్యప్రకాశ్, దేవేందర్‌రెడ్డి, పర్వేద నర్సింహులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు నక్క శ్రీనివాస్‌గౌడ్, శేరిగూడెం వెంకటయ్య, మాజీ జడ్పీటీసీ జడల రాజేందర్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మమతా, చల్లా సంధ్య, మునగపాటి స్వరూప, బండి యాదమ్మ, సంధ్యారాణి, కృష్ణారెడ్డి, పోలేపల్లి పూజిత, ఎంపీటీసీలు మంగళి కరుణాకర్, బంగ్రంపల్లి వనిత, గూడూరు సరళ, మధుకర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఏండీ చాంద్‌పాషా, పార్టీ నాయకులు నర్సింహులు, మల్లికార్జున్‌గౌడ్, శివప్రసాద్, రాంమ్మోహన్‌గుప్తా, రమేశ్‌యాదవ్, హరీశ్, ప్రదీప్, సురేశ్, సర్వేశ్, వెంకటేశ్, యాదిరెడ్డి, కారు చెన్నయ్య పాల్గొన్నారు.

**జోరుగా ఇంటింటి ప్రచారం**

షాద్‌నగర్‌రూరల్ : ఫరూఖ్‌నగర్ మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. విర్యాలలో వివిధ సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు.

**అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను గెలిపించండి**

నందిగామ : అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్ అన్నారు. నందిగామ, అంతిరెడ్డిగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు స్వామి, ఎంబడి రవి ఆధ్వర్యంలో సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ కుమార్‌గౌడ్ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వార్డుల్లో విస్తృతంగా ప్రచారం**

షాద్‌నగర్‌టౌన్ : షాద్‌నగర్ మున్సిపాలిటీలోని వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాలను విస్తృతంగా చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి గడపగడపకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. మున్సిపాలిటీలో 4వ వార్డుల్లో కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాండురంగారెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల క్షేమం కోసం ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. షాద్‌నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బాలు యాదవ్, నాయకులు బాలాజీ, వెంకటేశ్, సంతోష్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి : మున్సిపాలిటీని ఎంతో అభివృద్ధి చేసిన కాలె యాదయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని టవర్, లక్ష్మీకాలనీ, ఆదర్శనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీకి కోట్ల రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి చేసిన ఎమ్మెల్యేను యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్వేత, సంతోష్, చంద్రమౌళి, ఏఎంసీ చైర్మన్ పాపారావు, నాయకులు ప్రవీణ్‌కుమార్, వాసుదేవ్ కన్నా, పాండురంగారెడ్డి, యాదగిరి, చిన్న నర్సింహులు, విఠలయ్య, మహేందర్‌రెడ్డి, గోపాల్, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మంచి చేశాం.. మళ్లీ మేమే గెలుస్తాం:ఎమ్మెల్యే


కొత్తూరు, నవంబర్ 17: ప్రజలు మంచి చేసాం... మాకు మరోసారి ఓటు వేసి గెలిసిస్తారనే నమ్మకం ఉందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. కొత్తూరు మండల పరిధిలోని మక్తగూడ, రేగ్యాతండా, గూడూరు, మల్లాపూర్, మల్లాపూర్ తండా, తీగాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకలను ప్రజలకు అందించామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌కు తన సొంత మండలం నందిగామలోని 19 గ్రామాల్లో ఏ ఒక్క గ్రామంలో కూడా మెజార్టీ రాదని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి అన్నారు. అంజయ్య యాదవ్ భారీ మెజార్టీతో గెలువడం ఖాయమన్నారు. గెలుపు ఖాయమయిందని మెజార్టీ కోసం ప్రచారం నిర్వహిస్తున్నామని వివరించారు. అనంతరం జడ్పీటీసీ శ్రీలత మాట్లాడుతూ.. అవినీతికి మారు పేరుగా నిలిచే కాంగ్రెస్ పార్టీని నమ్మొదని అన్నారు. కార్యక్రమలో మక్తగూడ సర్పంచ్ కాట్న రాజు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు దయ్యాల పాండు, గూడూరులో సర్పంచ్ బ్యాగరి సత్తయ్య, గ్రామాధ్యక్షుడు సురేశ్, మల్లాపూర్ తండా సర్పంచ్ రవినాయక్, చిర్ర మధుసూదన్‌రావు, గ్రామాధ్యక్షుడు జయందర్‌రెడ్డి, తీగాపూర్ సర్పంచ్ రమాదేవి, ఎంపీటీసీ జగన్మోహన్‌రెడ్డి వైస్ ఎంపీపీ శోభ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మెండె కృష్ణయాదవ్, బాతుక దేవేందర్ యాదవ్, రమేశ్, సీనియర్ నాయకులు వడ్డె బాలయ్య, కౌన్సిలర్ కొస్గి శ్రీనివాసులు, ఎంపీటీసీలు చింతకింద రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ఘన స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు



నందిగామ : అంతిరెడ్డిగూడలో ఇంటింటి ప్రచారం చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ గణేశ్, సర్పంచ్ వెంకట్‌రెడ్డి



కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాండురంగారెడ్డి

## బీఆర్ఎస్‌లో చేరికల జోష్



ఎంపీపీ రవీందర్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బొదునంపల్లికి చెందిన యువకులు

కేశంపేట, నవంబర్ 17 : మండలంలోని బొదునంపల్లి గ్రామానికి చెందిన హనుమాన్ యువజన సంఘానికి చెందిన 30 మంది యువకులు శుక్రవారం ఎంపీపీ రవీందర్‌యాదవ్ నేతృత్వంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో నిరుపేదలు అభివృద్ధి చెందుతున్నారని ఎంపీపీ అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో హనుమాన్ యూత్ అధ్యక్షుడు బడ్క శివశంకర్, సభ్యులు శివకుమార్, మహేశ్, వంశీ రెడ్డి, అరుణ్‌కుమార్, మల్లేశ్, చంద్రశేఖర్, సాయికుమార్, మురళీ, శ్రీకాంత్, రాఘవేందర్, కుమార్, విజయ్, హరీష్, కుమార్, సాయి, మధుకర్, లడ్డు, గణేష్, వంశీ పాల్గొన్నారు.


**చేరికలతో బీఆర్ఎస్ మరింత బలోపేతం**



మురళీయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరిన నాగులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

షాద్‌నగర్‌రూరల్, నవంబర్ 17: నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తోనే సాధ్యమని, కారుగుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే తనయుడు మురళీయాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని నాగులపల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని పథకాలను గడపగడపకు వివరించాలన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, అశోక్, నాయకులు పాల్గొన్నారు.

## ముస్లింలను విస్మరించిన కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు



సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు

షాద్‌నగర్, నవంబర్17 : నేటి వరకు దేశంలోని ముస్లిం, మైనార్టీలను కాంగ్రెస్ పార్టీ కేవలం తమ రాజకీయాలకు మాత్రమే వాడుకున్నది తప్పా మైనార్టీల సంక్షేమంపై ఎప్పుడు కూడా ఆలోచించలేదని బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈద్గా కమిటీ అధ్యక్షుడు లబ్దుల్ రబ్జామీ, కౌన్సిలర్ సర్వర్ పాష, కో ఆప్షన్ సభ్యుడు గౌస్ జానీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, మైనార్టీ నాయకులు వీర్లపల్లి భేఖ్, ఎండీ సలీంలు మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో మైనార్టీల సంక్షేమాన్ని మన కండ్ల ముందు చూస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో ముస్లింలకు ఉన్న గౌరవం ఏ రాష్ట్రంలో లేదన్నారు. ఐకమత్యంతో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సమావేశంలో నాయకులు మొబీన్ ఘోరి, అశ్రఫ్, సాగర్, నిజాం, షబ్బీర్ లాల, ఖాజ డీఎస్, ఖైసల్, బిలాల్, జబ్బార్, పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణపై అవగాహన

షాద్‌నగర్‌రూరల్, నవంబర్ 17 : ఫరూఖ్‌నగర్ మండలంలోని రాయికల్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం జడ్చర్ల హైవే ఐఎస్ఏడీఏకే ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై కళాకారులచే అవగాహన సదస్సు నిర్వహించారు. రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలన్నారు. కార్యక్రమంలో జయమ్మ, రామకృష్ణ, కృష్ణయ్య పాల్గొన్నారు.